క్లుప్తంగా

తాలూకా సీఐగా ఎన్.శేఖర్



మదనపల్లె : మదనపల్లె తాలూకా సీఐగా ఎన్.శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సత్యనారాయణ బదిలీపై జిల్లా ఎస్పీ కార్యాలయానికి వీఆర్‌పై వెళ్లారు. అనంతపురం ఎస్పీ కార్యాలయంలో అటాచ్డ్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.శేఖర్ సాధారణ బదిలీల్లో మదనపల్లె తాలూకా స్టేషన్‌కు సీఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషిచేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

పీలేరు : తుఫాను సమయంలో ఆరోగ్యం పట్ల ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, నీటిని కాచి వడపోసి తాగాలని సూచించారు. తాజా ఆహారం మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాలు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నవజాతి శిశువుల, గర్భవతులు గృహాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యకరమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సుధాకర్



సుధాకర్



వెంకటరమణ

మదనపల్లె సిటీ: యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మదనపల్లెకు చెందిన సుధాకర్‌నాయుడు, జిల్లా కార్యదర్శిగా పురం వెంకటరమణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం సమర్పణ



గంధం సమర్పిస్తున్న దర్గా మకాన్‌దార్

మదనపల్లె సిటీ: స్థానిక బెంగళూరు బస్టాండు వద్దనున్న హజ్రత్ ఖాదర్‌షా ఔలియా దర్గా (బడేమకాన్) ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి గంధోత్సవం వైభవంగా జరిగింది. ఉరుసు పురస్కరించుకుని దర్గా పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇందులో భాగంగా దర్గా మకాన్‌దార్ సయ్యద్ హాషిం ఇంటి వద్ద నుంచి గంధంను ప్రత్యేకంగా అలంకరించిన పూలతాజియాను వాహనంలో ఊరేగింపుగా దర్గాకు చేరింది. ఖలీఫా మహబూబ్‌బాషా చదివింపులు చేశారు. దర్గాలోని మజార్లకు గలఫ్‌లతో అలంకరించారు. గంధం కార్యాక్రమానికి బసినికొండ దర్గా నిర్వాహకులు బాబా అబ్దుల్‌హుస్సేని, కలిచెర్ల గురువు శిష్యులు ఆరిఫ్‌బాషా, నవాజ్ బాషాలు గంధం కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. హిందూ,ముస్లిం సోదరులు దర్గాను సందర్శించి చదివింపులు చేశారు. ఉరుసులో దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. కార్యక్రమంలో దర్గా మకాన్‌దార్ సయ్యద్‌హాషిం, ముషాయిరా కమిటీ నిర్వాహకులు ఖమర్‌అమీని తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న హౌసింగ్ డీఈ శ్రీహరి

తంబళ్లపల్లె: మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ శ్రీహరి కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంజినీర్ల అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే ప్రక్రియ కోసం మెగా కంప్లీషన్ డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు. మండలంలో పునాది, గోడలు, రూఫ్‌లెవల్ స్థాయిలో 509 ఇళ్లు ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామ వలంటీర్ల సహకారంతో లబ్ధిదారులను చైతన్యపరిచి త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. జనవరి 31నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఏఈ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే నవాజ్‌బాషా
- కొండామారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం





ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమ బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఇతర నాయకులు

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని కొండామర్రిపల్లె పంచాయతీ ఇసుకనూతిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఫాతిమాబీ, ఎంపీటీసీ నీరుగట్టి మేరీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలుకరించారు. వైఎస్సార్ సీపీ నాలుగన్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలిపే బుక్‌లెట్స్‌ను ప్రజలకు అందించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, నీళ్లు వదలిన సమయంలో చాలామంది మోటార్లు వేసుకుంటుండటంతో దిగువ ప్రాంతాలకు నీరు చేరడం లేదని ఫిర్యాదు చేశారు. అలాగే సీసీ రోడ్లు వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీటిసమస్య పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందనివారెవరైనా ఉంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు అన్ని వర్గాల ప్రజలు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. గతంలో ఏ సమస్య వచ్చినా అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అధికారులే తమ వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో పార్టీ నాయకులకు ప్రజాధనాన్ని దోచిపెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఇబ్బందులు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో మోసపోయిన ప్రజలు...జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు జగనన్న చల్లగా ఉండాలని దీవిస్తున్నారన్నారు. 2024లో జరుగనున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుని, తమ, బిడ్డల జీవితాల్లో వెలుగులు కలకాలం నిలుపుకుంటామని తెలిపారన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, నీరుగట్టిరమణ, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జి.వెంకటరమణ, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి

మదనపల్లె : వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రజలను కోరారు. సోమవారం మున్సిపాలిటీలోని 20వవార్డు త్యాగరాజవీధి, 33వవార్డు నీరుగట్టువారిపల్లె-2వవీధి, మండలంలోని తట్టివారిపల్లె వెంకప్పకోట సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలకు వివిధ పథకాల రూపంలో అందించిన లబ్ధి వివరాలను తెలిపే సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి, మేలు చేస్తున్నందుకే తాము ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పేదలను కాని రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న అందిస్తున్న సంక్షేమపథకాలు, పాలనలో తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలను తమ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టాలని భావిస్తుండటం మనందరికీ గర్వకారణమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటే, చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రజలు చంద్రబాబు పాలనను, జగనన్న పాలనను బేరీజు వేసుకుని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, మరోసారి సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, కౌన్సిలర్లు ఎం.వి.రమణ, డిష్‌రామకృష్ణారెడ్డి, రామిశెట్టిశివయ్య, ఆర్.వి.శివారెడ్డి, వసీం, రహీం, శీలంరమేష్, గుండ్లూరు రఫీ, జేసీఎస్ కన్వీనర్లు మునిశేఖర్, బావాజీ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ సిద్ధల దీప, వేమారెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మదనపల్లె సిటీ: స్థానిక బెంగళూరు రోడ్డులోని దార్-ఉలుమ్-రహమానీయా మదరసాలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది క్యాలెండర్‌ను ముద్రించడం అభినందనీయమన్నారు. క్యాలెండర్ వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్‌ఖాజీ హాఫీజ్ ఇక్బాల్‌సాహెబ్, హజరత్ మహమ్మద్‌ఖాన్, రఫీబేగ్, ఇస్మాయిల్, బషీర్, బాబు, ప్యారు,గౌస్, మోద్దీన్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

మంచు దుప్పట్లో హార్సిలీహిల్స్



హార్సిలీహిల్స్‌పై కమ్మేసిన మంచు

బి.కొత్తకోట : జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను మంచు దుప్పటి కప్పుకుంది. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో హార్సిలీహిల్స్‌పై మూడురోజులుగా తుంపర్ల వర్షం కురుస్తోంది. రోజంతా కమ్ముకున్న మేఘాలు, చిరుజల్లులతో వాతావరణం చల్లగా మారిపోయింది. రాత్రి 8 గంటలు దాటితే చలి తీవ్రత అధికమై...బయట తిరగాలంటే వణకాల్సి వస్తోంది. కొండంత మంచు మేఘాలతో కప్పేయడంతో ప్రకృతి ప్రియులు కొండకు పరుగులు తీస్తున్నారు. సెల్ఫీలు, రీల్స్‌తో సందడిచేస్తూ, ముసురుజల్లుల్లో తనివితీరా ఆనందిస్తున్నారు. కొండపైకి వెళ్లే వాహనాలు లైట్ల వెలుగులో నడుస్తున్నా ఇబ్బందులు తప్పడం లేదు. ఘాట్‌రోడ్డుపై ప్రయాణం భయం భయంగా సాగుతోంది.

జలకళ పథకంతో రైతులకు ప్రయోజనం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



రైతులకు మోటార్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

కలికిరి: జలకళ పథకంతో రైతులకు ప్రయోజనం చేకూర్చుతుంది. నియోజకవర్గంలో మరింత మంది రైతులకు ఈ పథకం వర్తింపచేయనున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి సీఎల్‌ఆర్‌సీ కార్యాలయంలో గతంలో జలకళ పథకంలో బోర్లు వేసిన రైతులకు మోటార్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాయలసీమ జిల్లాల్లో రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో జలకళ పథకం తీసుకువచ్చిందని, అయితే సాంకేతిక కారణలతో కాంట్రాక్టర్లు మొగ్గు చూపకపోవడంతో మొదటగా దరఖాస్తులు చేసుకున్న రైతులకు బోర్లు వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇంకా సుమారు 500 మంది రైతులు జలకళ పథకానికి దరఖాస్తు చేసుకుని, అర్హత ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. జలకళ పథకంలో ఒక్కో రైతుకు బోరు, మోటారు, విద్యుత్ కనెక్షన్ సదుపాయం, స్టార్టరు మొత్తం రూ.8 లక్షలు వరకు ఉచితంగా లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం బోర్లు వేసిన రైతులకు మంజూరైన మోటార్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి, ఏపీడీ నందకుమార్‌రెడ్డి, తహశీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య, సర్పంచ్ వెంకటరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, నాయకులు మధుసూదన్ రెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దమండ్యం: తుఫాను ప్రభావం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో జరుగతున్న అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను కారణంగా ఎక్కడైనా పశువుల, గొర్రెలు, మేకలు మృతిచెందినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వెటర్నరీ డాక్టర్ తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. ప్రభుత్వం తీవ్ర కరువు మండలగా ప్రకటించిన నేపథ్యంలో బ్యాంక్‌ల్లో రుణాలు తీసుకున్న రైతుల నుండి వడ్డీ తీసుకొని, రుణాలు రీషెడ్యూల్ చేయాలని ఆమె కోరారు. జలజీవన్ మిషన్ ద్వారా 46 గ్రామాలలో తాగునీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూస్ ఏఈ తెలిపారు. ఇందు కోసం గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఎండీసీ అధ్యక్షుడు రమేష్, ఏఈలు శంకర్ రెడ్డి, హరిప్రసాద్, సందీప్, షాబాజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోరు వర్షంలోనూ బియ్యం పంపిణీ

కలకడ : మిచాంగ్ తుఫాన్ కారణంగా మండలంలోని అన్ని గ్రామాలలో జోరు వర్షం కురుస్తున్నా ఎండీయూ ఆపరేటర్లు అందరూ బియ్యం పంపిణీ కొనసాగించారని సివిల్ సప్‌లెస్ డిప్యూటీ తహసీల్దార్ కృపావతి తెలిపారు. కేంద్ర టీం పర్యటన ఉందని, అందరూ డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు విధిగా మొదట అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాలన్నారు. ఎక్కడా సమస్య రాకుండా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా నిత్యవసర సరుకులు అందజేయాలని ఆదేశించారు. మండలంలో మొత్తం 11,161 బియ్యం కార్డులు ఉండగా సోమవారం 2,821 కార్డులకు అందజేసి 23 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. వర్షాలకు మండలంలో ఎక్కడా ప్రమాదాలు జరగలేదని, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రమదాల నివారణకు అన్ని చర్యలు తీసుకువడానికి సిద్ధంగా ఉన్నట్లు తహసీల్దార్ ప్రదీప్ తెలిపారు.

భద్రకాళి సమేతుడికి పల్లకీ సేవ

రాయచోటిటౌన్ : శ్రీ భద్రకాళీ సమేతుడికి పల్లకీ సేవ నిర్వహించారు. ప్రతి సోమవారం రాత్రి స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి ఊరేగిస్తారు. ఈ క్రమంలోనే ఉత్సవమూర్తులను పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి ఆలయ మాఢ వీధులలో ఊరేగించారు.

మిచాంగ్ తుఫానుపై అప్రమత్తంగా ఉండండి



ఆర్డీఓ ఎం.ఎస్.మురళి

మదనపల్లె : మిచాంగ్ తుఫాను తీవ్ర తుఫానుగా మారిన నేపథ్యంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిచాంగ్ తుఫాను మంగళవారం నెల్లూరు-మచిలీపట్నం మధ్య బాపట్లకు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, వాతావరణ శాస్త్రవేత్తలు సూచించారన్నారు. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు ఉండటంతో, వర్షాలు పడవచ్చని చెపుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో పడే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు చలిగాలుల్లో బయట తిరగకుండా, వేడినీళ్లు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డివిజన్‌లో ఇప్పటివరకు తుఫాను ప్రభావం లేకపోవడంతో తహసీల్దార్‌లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామన్నారు. అవసరమైతే ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అభివృద్ధిలో తంబళ్లపల్లె ఆదర్శం



సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తంబళ్లపల్లె: స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపారని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం బాలిరెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ పతాకాన్ని, సంక్షేమం, అభివృద్ధి పథకాల సమాచార బోర్డులు, బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తూ ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అప్పిరెడ్డి, నాయకులు నరేంద్రరెడ్డి, కోటిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం



కలకడ: కత్తివారిపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీదేవి



పెద్దతిప్పసముద్రం: రంగసముద్రంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కలికిరి: వైఎస్సార్‌సీపీతో పేదల సంక్షేమమని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మేడికుర్తిలో సోమవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలను బేరీజు వేసుకుని ప్రజలు వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని బలపరచి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, నాయకులు డాక్టర్ వెంకటరమణ, రెడ్డెప్పరెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం

పెద్దతిప్పసముద్రం: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే సీఎం జగనన్నకే సాధ్యమని జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీపీ మహమూద్, మండలాధ్యక్షుడు గణపతిరెడ్డి, జెడ్పీటీసీ శివన్న ధీమా వ్యక్తం చేసారు. మండలంలోని రంగసముద్రంలో సోమవారం ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ బొక్కసం శివప్రసాద్, ఎంపీటీసీ సుజాత, స్థానిక నాయకులు రవిశంకర్, సుబ్రమణ్యం, రామిరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, చలపతిల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్‌జగన్ కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు

సంక్షేమ పథకాలతోనే పేదరిక నిర్మూలన

కలకడ : రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలతోనే పేదరిక నిర్మూలన సాధ్యమైందని ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లెలో సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే ఇవ్వని హామీలు కూడా అమలు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగనన్నను మరోమారు గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, సర్పంచ్ రామచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్య, కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బాషా, రవికుమార్, మాతప్ప, వెంకట్రమణ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన సదస్సులు





ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, శిక్షణ ఇస్తున్న ఏఎస్ఓ రామ్మోహన

తంబళ్లపల్లె: ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర ఆదేశాల మేరకు మండలంలో ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కొటాల, గోపిదిన్నె పంచాయతీల్లోని ఆరు పోలింగ్ కేంద్రాల్లో సెక్టోరియల్ అధికారి రమణకుమార్ ఈవీఎంలపై ఓటర్లకు అవగాహనతో పాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే తీరుపై వివరించారు.

ఈవీఎంలపై శిక్షణ కార్యక్రమం

పీలేరు రూరల్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై సెక్టోరియల్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల అధికారి కె. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. 51 మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు సెక్టోరియల్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయులు, నరసింహులు, ఖాజాబీ, ఏఎస్‌వో రామ్మోహన, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ..శంభోశంకర



మదనపల్లె సిటీ: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మదనపల్లె సిటీ: హరహర మహాదేవ..శంభోశంకర అంటూ శైవక్షేత్రాల్లో శివనామ స్మరణ మారుమోగింది. కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకుని మదనపల్లె పట్టణంలోని శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు స్వామిని దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీ సోమేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఆలయంలో కేదారేశ్వర వ్రతం నిర్వహించారు. అర్చకులు ఆలూరి ఫణికుమార్‌శర్మ భక్తులకు కేదారేశ్వర వ్రతం విశిష్టతను చదివి వినిపించారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని యోగభోగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో స్వామి,అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేశారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి పూజలు నిర్వహించారు. స్థానిక బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని దీపాలతో అలంకరించారు.స్థానిక సీటీఎం రోడ్డులోని మంజునాథస్వామి ఆలయంలో కేదారేశ్వరగౌరీ పూజలు నిర్వహించారు.

వైభవంగా కార్తీక పూజలు

రామసముద్రం: రామసముద్రం మండలం చెంబకూరు, కాప్పల్లె సమీపంలోని శ్రీలోకనాథేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అలాగే మూగవాడిలోని శ్రీపుండీశ్వర్‌స్వామి , గుంతయంబాడిలోని శ్రీపుండరీశ్వరస్వామి, బల్లసముద్రంలో కొండపై వెలసిన శ్రీవాలీశ్వరస్వామి, రామసముద్రంలోని శ్రీచంద్రశేఖరస్వామి, వాలీశ్వరస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర నోములు

వాల్మీకిపురం: స్థానిక కోనేటివీధిలోని శ్రీ లక్ష్మీకామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసంను పురస్కరించుకొని సోమవారం మహిళలు సామూహిక కేదారేశ్వర నోములు నోచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమాలను ప్రారంభించి, స్వామివారికి పంచామృతాభిషేకం, బిళ్వార్చన, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన కేదారేశ్వర స్వామి వారు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ఆస్థాన మండపంలో అధిరోహింపజేశారు. ఆస్థాన మండలంలో సామూహికంగా మహిళలు కేదారేశ్వర నోములను నోచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శీనాస్వామి కేదారేశ్వర వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు.

శివాలయంలో ప్రత్యేక హోమాలు

పెద్దతిప్పసముద్రం: స్థానిక శివాలయంలో సోమవారం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. కార్తీక మాసోత్సవాల్లో భాగంగా పంచామృతాభిషేకం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, మహా మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



వాల్మీకిపురం: నోములు నోచుకుంటున్న మహిళలు